# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు

రాయలసీమ

వై.ఎస్. ఆర్. కడప । కర్నూలు । అనంతపురం

అన్నమయ్య జిల్లా । నంద్యాల । సత్యసాయి జిల్లా


## తహసీల్దార్, వీఆర్వో ల పై సస్పెండ్ వేటు...

ఓజిలి, పెన్ పవర్, డిసెంబర్ 18

తిరుపతి జిల్లా ఓజిలి మండలం తహసిల్దారు పద్మావతి,వీఆర్వో ఢిల్లయ్య(దిలీప్) లను.. ఓజిలి మండలం వీర్లగుణపాడు ప్రభుత్వ భూముల్లో అవకతవకలకు పాల్పడిన కారణంగా జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది .. గతంలో కూడా అనేక.. విమర్శలు వ్యక్తం అయ్యాయి ఓజిలి మండల రెవిన్యూ కార్యాలయం పై..ఇలాగే అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలలో కూడా.. అవకతవకలు జరుగుతున్నాయి.. భూముల విషయంలో.. చేతివాటాలు ప్రదర్శిస్తున్నారు అధికారులు వీటన్నిటిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కూడా ప్రజల నుండి విజ్ఞప్తులు వెలువెత్తుతున్నాయి.



## ఫిజియోథెరపీ నేటి వైద్య విధానాల్లో కీలక పాత్ర..

### -ఎమ్మెల్యే గళ్ళా మాధవి..

పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 18.

గుంటూరు ఏసీ కాలేజ్ ఆఫ్ లా క్యాంపస్ నందు ఉన్న కుగ్లర్ మెమోరియల్ ఫిజియోథెరపీ డిగ్రీ కాలేజ్ లో నిర్వహించిన ఫ్రెషర్స్ డే %ఊ% సెమీ క్రిస్మస్ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై ఫిజియోథెరపీ అనేది నేటి వైద్య విధానాల్లో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంటోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. పోస్ట్ సర్జరీ అయినా, ప్రీ సర్జరీ అయినా మందులు లేకుండా, సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా చికిత్స అందించే విధానాల్లో ఆక్యుపంక్చర్‌తో పాటు ఫిజియోథెరపీ ముందంజలో ఉందన్నారు. ఈ రంగానికి సమాజంలో ఆదరణ రోజురోజుకు పెరుగుతోందని, ఏఐజి, కిమ్స్ వంటి పెద్ద ఆసుపత్రుల్లో కూడా ఫిజియోథెరపీ విభాగాలు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు.

రానున్న రోజుల్లో ఫిజియోథెరపీ విద్యార్థులు, డాక్టర్లకు మంచి భవిష్యత్తు ఉందని, ఈ రంగంలో 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న బెంజమిన్ గారు అనేక మంది నైపుణ్యం కలిగిన ఫిజియోథెరపీ డాక్టర్లను సమాజానికి అందిస్తున్నారని ప్రశంసించారు. ఇప్పటికే ఎంతోమందిని గొప్ప వైద్యులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి సేవ చేస్తున్నందుకు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు "కేర్ విత్ కంపాషన్" అనే నినాదాన్ని గుర్తుచేస్తూ, వైద్య వృత్తిని కేవలం సంపాదన మార్గంగా కాకుండా సమాజానికి సేవ చేసే దృక్పథంతో చేపడితే తప్పకుండా మంచి గుర్తింపు, గౌరవం లభిస్తాయని సూచించారు. ఇలాంటి మంచి విద్యాసంస్థలు ఉన్నంతకాలం



సమాజానికి నైపుణ్యం కలిగిన ఉత్తమ డాక్టర్లు లభిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, మరోసారి బెంజమిన్ కి, ప్రశాంతి కి, కాలేజ్ స్టాఫ్‌కు, అలాగే కుగ్లర్ ఫిజియోథెరపీ కళాశాల విద్యార్థులందరికీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుభాకాంక్షలు తెలిపారు.

## దక్షిణాఫ్రికా వైఎస్సార్‌సీపీ కార్యకలాపాలపై

## జగనన్నతో పద్మజ భేటీ:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 18:



దర్బన్/ప్రత్యేక ప్రతినిధి: దక్షిణాఫ్రికాలో వైఎస్సార్‌సీపీ కార్యకలాపాలపై చర్చించేందుకు దర్బన్ కోఆర్డినేటర్ కొమరవోలు పద్మజ ఇటీవల పార్టీ అధ్యక్షులు లివైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (జగనన్న)లిను కలిశారు. ఈ సందర్భంగా దక్షిణాఫ్రికాలోని పార్టీ శ్రేణుల కార్యక్రమాలు, సభ్యత్వ విస్తరణ, ప్రజా సమన్వయ కార్యక్రమాలు తదితర అంశాలపై ఆమె వివరించినట్లు సమాచారం.పార్టీ కార్యకర్తల కృషిని జగనన్న సానుకూలంగా స్పందించి అభినందించారని, దక్షిణాఫ్రికాలో పార్టీ బలోపేతానికి తన ఆశీస్సులు అందించారని పద్మజ తెలిపారు. విదేశాల్లోనూ పార్టీపై అభిమానంతో ముందుకు సాగుతున్న శ్రేణుల సేవాభావం ప్రశంసనీయమని జగనన్న పేర్కొన్నారని ఆమె తెలిపారు.ఇకపై దక్షిణాఫ్రికాలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుగ్గా నిర్వహించి, సమన్వయంతో ముందుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తామని పద్మజ వెల్లడించారు.

## నరసరావుపేటలో స్వచ్ఛభారత్

## స్వచ్ఛ ఆంధ్ర మిషన్

### శుభ్రత - పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 18: ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్ దేశవ్యాప్తంగా పరిశుభ్రతను ప్రజా ఉద్యమంగా మార్చింది. మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛ భారతాన్ని సాకారం చేయడానికి 2014లో ప్రారంభమైన ఈ మిషన్, ఘన వ్యర్థ నిర్వహణ, మరుగుదొడ్ల నిర్మాణం, పరిశుభ్రత అవగాహనపై దృష్టి సారించి దేశాన్ని మార్చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోనూ స్వచ్ఛ భారత్‌ను అనుసరించి స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరాలు, గ్రామాల్లో శుభ్రతా కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం నరసరావుపేట కోర్టు ఆవరణలో శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమాన్ని నేరుగా పర్యవేక్షించారు. జేసీబీ యంత్రాలు, కార్మికుల సహకారంతో చెత్త, రాళ్లు, పిచ్చి మొక్కలను తొలగించి కోర్టు ఆవరణను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. శుభ్రతా కార్యక్రమం అనంతరం డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోర్టు ప్రాంగణంలోని టెన్నిస్ కోర్టులో టెన్నిస్ ఆడుతూ సరదాగా గడిపారు. ఆ తర్వాత మార్కెట్ సెంటర్‌లో చిరు వ్యాపారులను పలకరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. మీకు నేనున్నాను అంటూ భరోసా ఇచ్చి ప్రజలకు దగ్గరయ్యారు. స్వచ్ఛ భారత్ – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ద్వారా పరిశుభ్రతను జీవనశైలిగా మార్చేందుకు డాక్టర్ చదలవాడ అరవింద బాబు చేపట్టిన చొరవ స్థానికుల నుంచి హర్షధ్వానాలు అందుకుంటోంది. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.





## జొన్నలగడ్డ గ్రామ సచివాలయంపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆకస్మిక తనిఖీ

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 18: పల్నాడు జిల్లా జొన్నలగడ్డ గ్రామంలోని సచివాలయాన్ని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు గురువారం నాడు ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో జరుగుతున్న పరిపాలనా పనితీరు, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై ఆయన సమీక్షించారు. సచివాలయాన్ని టైం టు టైం సక్రమంగా మెయింటైన్ చేయాలని, గ్రామస్తుల నుంచి వచ్చే సమస్యలపై నిర్లక్ష్యం చూపకుండా వారిని కూర్చోబెట్టి వివరాలు తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు వేగంగా, పారదర్శకంగా చేరేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సచివాలయం కీలక పాత్ర పోషించాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సేవలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు.

## గుంటూరు యమహా షోరూం లో రెండు సరికొత్త మోడల్స్ లాంచ్....

### -లెగసి మోటార్స్ ఆర్థరైజ్డ్...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 18.

మొదటి కొనుగోలుదారుకి బండి కీ అందజేస్తున్న గుంటూరు ఆర్ టి ఓ బ్రేక్ ఇన్స్పెక్టర్ మల్లీశ్వరి లెగసి మోటార్స్ ఆర్థరైజ్డ్ యమహా షోరూం గుంటూరులో రెండు సరికొత్త మోడల్ను లాంచ్ చేయడం జరిగింది. ఈ మోడల్స్ ఎక్స్ ఎస్ ఆర్ 155 సిసి, ఎఫ్ జెడ్ రేవ్ 150 సిసి లను గుంటూరు ఆర్టీవో బ్రేక్ ఇన్స్పెక్టర్ మల్లీశ్వరి గ్రాండ్ గా లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీవో బ్రేక్ ఇన్స్పెక్టర్ మల్లీశ్వరి మాట్లాడుతూ ఈరోజు రెండు సరికొత్త అత్యాధునిక ఫీచర్స్ గల కొత్త మోడల్స్ ను లాంచ్ చేయడం తనకు చాలా ఆనందకరమని ఈ వెహికల్స్ చాలా బాగున్నాయి అని మంచి మోడల్ మరియు క్వాలిటీ కలిగి ఉన్నాయని తెలియజేశారు.మరియు వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు మనకి ఇతర వాహనదారులకి ఎంతో శ్రేయస్కరమని ఈ హెల్మెట్ తప్పనిసరి వాడకం అని ఆమె ఈ సందర్భంగా సూచించారు. హెల్మెట్ వాడకం అనేది అందరూ పాటించాలని సురక్షితంగా ప్రయాణించాలని తెలియజేశారు. ఈ వాహన లాంచ్ కార్యక్రమంలో సీఈవో వై.అరుణ్ తేజ , జి ఎం జి.విజయ్ , మేనేజర్ బి.సాయి మరియు షోరూం సిబ్బంది కొనుగోలుదారులు పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘోర రోడ్డు ప్రమాద కేసులో ఐదుగురికి 5 రోజుల పోలీస్ కస్టడీ

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 18: పల్నాడు జిల్లాలో ఇటీవల జాతీయ రహదారిపై చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు దుర్మరణం పాలవ్వగా, ఈ ఘటనకు సంబంధించిన కేసులో న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని భావించిన కోర్టు, ప్రధాన నిందితుడిగా ఉన్న ఏఎస్ఐ కుమారుడు వెంకటనాయుడు సహా మొత్తం ఐదుగురిని ఐదు రోజుల పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు నిందితులు రేపటి నుంచి ఈ నెల 22వ తేదీ వరకు పోలీస్ కస్టడీలో ఉండి విచారణను ఎదుర్కొనున్నారు. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులు నరసరావుపేట సబ్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి ప్రమాదానికి గల పూర్తి కారణాలు, నిందితుల పాత్ర, వారి మధ్య ఉన్న సంబంధాలు, ముందస్తు ప్రణాళిక ఏదైనా ఉందా అనే అంశాలపై లోతైన విచారణ అవసరమని ప్రాసిక్యూషన్ కోర్టుకు వివరించింది. నిందితులను ప్రత్యక్షంగా విచారించకుండా వాస్తవాలు వెలుగులోకి రావని వాదించడంతో కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతి ఇచ్చింది. ఈ కేసులో సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్, మొబైల్ ఫోన్ కాల్ డేటా, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు సేకరించే ప్రక్రియ కొనసాగుతోందని పోలీసులు



తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా, ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో విచారిస్తున్నామని పోలీసులు స్పష్టం చేశారు. ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది.

## పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్, 18:

భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పల్స్ పోలియో కార్యక్రమం గురించి శిక్షణ కార్యక్రమం ను గురువారం నిర్వహించారు. కార్యక్రమమునకు ఏఎన్ఎంలు,ఎంఎల్ హెచ్ పి లు,ఏ డబ్ల్యూ, ఆశ కార్యకర్తలు హాజ రయ్యారు.ఈనెల 21 వ తేదీన నిర్వహించబడు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంకు సంబంధించి వెల్లటూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.పల్స్ పోలియో కార్యక్రమమునకు సంబంధించిన నినాదాలు చేస్తూ వెల్లటూరు బస్టాండ్ సెంటర్ నందు మానవహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అబ్రహం లింకన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆదివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో రహిత భారతదేశం ను ఏర్పాటు చేయుటకు ప్రజలందరూ సహకరించవలసిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ చైతన్య మరియు వైద్యులు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు



## పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు.

భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్,18:

మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల లో గురువారం మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మరియు పోటీలను నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి నీలం దేవరాజ్ పోటీలను ప్రారంభించి నిర్వహించడం జరిగింది.సైన్సు ఎగ్జిబిషన్లో మొత్తం 24 ప్రాజెక్టు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.విజేతలు గా వ్యక్తిగత విభాగంలో ప్రథమ స్థానం పెసర్లంక పాఠశాలకు చెందినసతీష్ యలవర్తి, గ్రూపు విభాగంలో ప్రథమ స్థానం పెదపూడి పాఠశాలకు చెందిన వై.జగదీష్ టీం, ఐలవరం పాఠశాలకు చెందిన మోనేష్ టీం, దేచర్ విభాగంలో తీయమరా ఉన్నత పాఠశాల కు చెందినఉమామహేశ్వర రావువిజేతలుగా గెలవడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మండల సైన్స్ కో ఆర్డినేటర్ అంబటి జాకబ్,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చందలూరి రామ కోటేశ్వర రావు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా నిర్ణయంతో అభివృద్ధి చేయండి

## పట్టణంలో తొలగించిన విగ్రహాలను యధా స్థానంలో ఏర్పాటు చేయాలి

## ఏకపక్ష ధోరణికి విముక్తి పలకాలి-మహనీయులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్18:

బాపట్ల పట్టణాన్ని ప్రజామోదంతో అభివృద్ధి పరచాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ చెప్పారు. గురువారం బాపట్ల పట్టణంలోని వివిధ సమస్యలపై ఆయన మున్సిపల్ కమిషనర్ తో భేటీ అయ్యి వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందించారు. పట్టణంలో మాస్టర్ ప్లాన్ పై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకుని శిఖరం వారి వీధిని మాస్టర్ ప్లాన్ లో చేర్చకపోవడం వల్ల జరిగే నష్టాన్ని వివరించారు. పర్యాటక రంగం విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న వేళ పాండురంగాపురం సముద్రతరానికి ప్రధాన రహదారిగా శిఖరం వారి వీధి నిలుస్తుందని అటువంటి రహదారిని మాస్టర్ ప్లాన్ లో చేర్చి సూర్యలంక రహదారికి దీటుగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. మాస్టర్ ప్లాన్ పై ఇప్పటివరకు 14 అర్జీలు వచ్చాయని వాటిని సానుకూలంగా పరిష్కరించాలన్నారు. అభివృద్ధి చేసే విషయంలో ఒంటిపోకడ నిర్ణయాలు తీసుకోకుండా ప్రజలను సంప్రదించి వారితో సమావేశాలు నిర్వహించి ముందుకు సాగాలని కోరారు.

**విగ్రహాలను తిరిగి ఏర్పాటు చేయాలి**

బాపట్ల పట్టణంలో రహదారుల వెడల్పు కార్యక్రమంలో భాగంగా తొలగించిన విగ్రహాలను తిరిగి యధా స్థానంలో ప్రతిష్టించాలని ఆయన కమీషనర్ ను కోరారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను రాజకీయ నేతలుగా చూడకుండా వారికి ఉన్న ప్రజాధరణను దృష్టిలో ఉంచుకొని తిరిగి ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో విగ్రహాలు తొలగించే సమయంలో అప్పుడు ఉన్న కమిషనర్ విగ్రహాలు అభివృద్ధి అనంతరం అదే స్థానంలో ఏర్పాటు చేస్తామని ముందుగానే ప్రకటించి వాటిని తొలగించడం జరిగిందని గత కమిషనర్ ఆదేశాలను ప్రస్తుత కమిషనర్ ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

**ఏకపక్ష ధోరణికి విముక్తి పలకాలి**

గత ప్రభుత్వ హయాంలో పట్టణంలోని వివిధ సర్కిల్ లకు వివిధ నామ కారణాలు చేస్తూ రూపొందించిన గెజిట్ ను రద్దుపరిచి ఏకపక్ష ధోరణికి స్వస్తి పలకాలని అన్నం సతీష్ ప్రభాకర్ చెప్పారు. గతంలో ఏర్పాటు చేసిన సర్కిల్ నామ కారణాలన్నీ రద్దుపరిచి ప్రజాభిప్రాయం సేకరించి ప్రజామోదంతో సర్కిళ్లకు నామకరణం చేయాలన్నారు.

**చెత్త ట్రాక్టర్ల వద్ద విగ్రహాల పై ఆగ్రహం**

బాపట్ల పట్టణంలో తొలగించిన విగ్రహాలను మునిసిపల్ అధికారులు మున్సిపల్ కార్యాలయం వద్ద చెత్త ట్రాక్టర్లు నిలిపే ప్రదేశంలో ఉంచడంపై అన్నం సతీష్ ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాలను ఇటువంటి ప్రదేశంలో ఉంచటం సరైన పద్ధతి కాదని మున్సిపల్ అధికారులు తీరు మార్చుకోవాలని సూచించారు. మహనీయులను గౌరవించవలసిన బాధ్యతను గుర్తు చేసి అధికారులు విగ్రహాల ఏర్పాటులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విగ్రహాలు ఏర్పాటు చేసే బాధ్యతను భారతీయ జనతా పార్టీ తీసుకుంటుందని హెచ్చరించారు.

బాపట్ల పట్టణం అనేది ఒక పార్టీ, ఒక వ్యక్తికి సంబంధించింది కాదని ప్రజల అందరిదని అందరి ఆమోదంతోనే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని లేనిపక్షంలో ప్రజల తరఫున పోరాటాలు చేయడానికి సిద్ధమని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కొండారెడ్డి అనిల్ కుమార్, కొత్ర రామకృష్ణ, బుర్ల రత్తయ్య, మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్ ఆంధ్రప్రదేశ్ 2025 రన్నరప్‌గా బాపట్ల యువతి కోమల సాయి వడాలశెట్టి మెరుపు - బాపట్ల పట్టణానికి వన్నె తెచ్చిన విజయం

పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 18

విజయవాడలో ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మకమైన "మిస్ ఆంధ్రప్రదేశ్ 2025" అందాల పోటీలలో స్థానిక యువతి,ప్రస్తుత అమలాపురం మున్సిపల్ కమీషనర్ నిర్మల్ కుమార్ కుమార్తె వడాలశెట్టి కోమల సాయి రన్నరప్‌గా నిలిచి సత్తా చాటారు.తన అద్భుతమైన ప్రతిభ, ఆత్మవిశ్వాసం, వాక్చాతుర్యంతో న్యాయమూర్తులను, ప్రేక్షకులను ఆకట్టుకున్న కోమల, ఈ ఘనత ద్వారా బాపట్ల పట్టణానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చారు. ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 25 మందికి పైగా పోటీదారులు పాల్గొన్నారు. ఫ్యాషన్, సంస్కృతి మరియు టాలెంట్ వంటి పలు రౌండ్లలో జరిగిన తీవ్రమైన పోటీలో, కోమల తనదైన శైలిలో రాణించారు.

ముఖ్యంగా, ప్రశ్న-జవాబు రౌండ్‌లో ఆమె ప్రదర్శించిన పరిణతి, సామాజిక బాధ్యతపై ఆమెకున్న అవగాహన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కోమల సాయి స్వస్థలం బాపట్ల పట్టణంలో భీమావారిపాలెం.

తండ్రి గతంలో బాపట్ల మున్సిపల్ కమీషనర్ గా పనిచేసి ప్రస్తుతం అమలాపురం మున్సిపల్ కమీషనర్ గా పనిచేస్తున్నారు. ఆమె ఈ ప్రయాణంలో పడిన శ్రమ, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం అంత ఇంత కాదు.

ఈ విజయం సాధించడానికి ఆమె ఎంతగానో కష్టపడ్డారని, ఇది కేవలం బాహ్య సౌందర్యానికి సంబంధించిన పోటీ కాదని, వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని ఆమె అభిప్రాయపడ్డారు. రన్నరప్ విజేతగా నిలిచిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ, కోమల తన భవిష్యత్తు లక్ష్యాలను పంచుకున్నారు. ఈ వేదికను ఉపయోగించుకుని మహిళా సాధికారత,విద్యావ్యాప్తి కోసం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఆమె విజయం స్థానిక యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రోడ్డు భద్రత చర్యలపై ప్రత్యేక దృష్టి

పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 18: పల్నాడు జిల్లా లో ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎం. హనుమంతరావు ఆధ్వర్యంలో గురువారం నాడు నరసరావుపేట పరిధిలో రోడ్డు భద్రత చర్యలు చేపట్టారు. సీఐ లోకనాథ్ నాయకత్వంలో రహదారులపై ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రధాన కూడళ్లతో పాటు కీలక ప్రాంతాల్లో హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలనే సందేశాన్ని పోలీసులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది చురుకుగా పాల్గొని, రోడ్డు భద్రత చర్యలను సమర్థవంతంగా అమలు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా ఇలాంటి చర్యలు కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు.

# రెండు చుక్కలతో పోలియో మహమ్మారిని తరిమికొడదాం

### మీడియాతో గాదెవారిపల్లి పి హెచ్ సి వైద్యఅధికారి డాక్టర్ విజయ్ నాయక్

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల :- - 18



చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేసి పోలియో మహమ్మారిని తరిమికోడదామని గాదెవారిపల్లి పి హెచ్ సి అధికారి డాక్టర్ విజయ్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం గాదెవారిపల్లి పి. హెచ్. సి వైద్యశాలలో పల్స్ పోలియో పై సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నెల 21వ తేదీ ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరి పై ఉందని గాదెవారిపల్లి పి. హెచ్.సి పరిధిలోని అన్ని గ్రామాలలో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయలని నూటికి నూరు శాతం ప్రతిఒక్క చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయవలసిన బాధ్యత ముఖ్యంగా మనందరి పై ఉందని పి హెచ్ సి పరిధిలోని గ్రామాలలో తల్లితండ్రులు కూడా చిన్నారుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రతిఒక్కరు పోలియో చుక్కలు వేయించాలని అయన కోరారు. ఈ సమావేశంలో పి. హెచ్. సి సిబ్బంది, ఆశ వర్కర్లు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగారెడ్డి అమృతమ్మకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

### -ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్న దొరవారిసత్రం మండల అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు

దొరవారి సత్రం, పెన్ పవర్, డిసెంబర్ 18

దొరవారిసత్రం మండలం ఆనేపూడి గ్రామంలో తెలుగుదేశం నాయకులు లింగారెడ్డి మురళీకృష్ణరెడ్డి ఆయన సోదరుడు ప్రముఖ కాంట్రాక్టర్ లింగారెడ్డి హరేరామ్ రెడ్డి ల తల్లి స్వర్గీయ ఆనేపూడి చంద్రరెడ్డి శ్రీమతి అమృతమ్మ బుదువారం మృతిచెందారు. అనేపూడి తెలుగుదేశం నాయకులు మురళిరెడ్డికు మాతృ వియోగం అని విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ గురువారం ఉదయం ఆనేపూడి గ్రామానికి విచ్చేసి అమృతమ్మకు నివాళి అర్పించి ఆమె కుమారులు మురళీకృష్ణ రెడ్డి, హరేరామ్ రెడ్డి లకు తమ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట లాయర్ సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, దొరవారిసత్రం మండలం అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు, ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు గోను జకరయ్య, సీనియర్ నాయకులు ఉచ్చూరు శీనయ్య, పూలతోట సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు, శింగనాల్తూరు చంద్రయ్య నాయుడు, జాన్ రమేష్, పూలతోట మాజి ఎంపిటిసి కొణతం కిషోర్, తెలుగుదేశం నాయకులు



వంకా రాధయ్య(ఆనేపూడి), బత్తెయ్య(ఆనేగొట్టం), తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా పారదర్శకంగా నవీకరించడానికి రాజకీయ పక్షాల సహకారం అందించాలి

### -తహసీల్దార్ హుస్సేన్



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 18:

చిలకలూరిపేట: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిపే సమావేశం గురువారం ఉదయం పేట తహసీల్దారు కార్యాలయంలో జరిగింది. ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన వారిని నూతన ఓటర్లుగా చేర్పించాలని, అలాగే చనిపోయిన ఓటర్ల వివరాలు, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలు ఎప్పటికప్పుడు రాజకీయ పక్షాల ప్రతినిధులు స్థానిక బి ఎల్ ఓ లకు అందించాలని పేట తహశీల్దార్ హుస్సేన్ పార్టీ ప్రతినిధులను కోరారు. స్థానిక పార్టీ ప్రతినిధుల సహకారంతో ఓటరు జాబితా స్వచ్ఛీకరణ సాధ్యపడుతుందని, అలాగే 1200 ఓటర్లు పైబడిన పోలింగ్ బూత్ లను విభజించే ప్రక్రియ కూడా పూర్తి అయిందని, 2002 ఓటర్ల జాబితా తో ప్రస్తుత జాబితా మ్యాపింగ్ చేసే కార్యక్రమం కూడా దాదాపు పూర్తి అయిందని తెలిపారు. సమావేశంలో పార్టీల ప్రతినిధులు మురకొండ మల్లి బాబు, షేక్ అజహారుద్దీన్, విడదల శ్రీనివాసరావు,యం. రాధాకృష్ణా, రావు సుబ్రహ్మణ్యం,సాంబశివరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సందెపూడి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల సమావేశం.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 18:

యడ్లపాడు : మండల పరిధిలోని సందెపూడి గ్రామంలో సర్పంచ్ మద్దినీడి శివరామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయి సమస్యలపై చర్చిస్తూ, వివిధ అభివృద్ధి అంశాలపై సూచనలు వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు మాట్లాడుతూ, గ్రామంలో ప్రస్తావించిన పలు సమస్యలను మాజీ మంత్రి మరియు శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకుడు కుర్ర రత్తయ్య,తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి పోపూరి వెంకయ్య, తెలుగు రైతు జిల్లాఅధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు కందిమళ్ల రఘు రామారావు, సొసైటీ చైర్మన్ సుబ్బారావు, జాలాది నీటి సంఘం అధ్యక్షులు పోపూరి రాఘవయ్య, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.



# అక్కినేని నాగేశ్వరరావు విద్యాభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు..

**-అక్కినేని నాగేశ్వరరావు కళాశాల విశ్వవిద్యాలయ స్థాయికి ఎదగాలి.. -కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు**







మచిలీపట్నం (పెన్ పవర్) డిసెంబర్ 18:
తెలుగు చలనచిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర వేసిన మహానటుడు, పద్మభూషణ్ అక్కినేని నాగేశ్వరరావు విద్యాభివృద్ధికి కృషిచేసిన మహనీయుడని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కొనియాడారు.
గురువారం ఉదయం ఆయన గుడివాడలోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడలో సరైన విద్యాసంస్థ లేని లోటును గమనించి ఎందరో మహనీయుల కృషితో కళాశాల ఏర్పాటు అయిందని గుర్తు చేస్తూ, నేటితరం వారందరినీ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కళాశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి పూర్వ విద్యార్థులు కళాశాల మరింత అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. వారి సహకారంతో కళాశాల విశ్వవిద్యాలయ స్థాయికి ఎదగాలి అని ఆకాంక్షించారు. కళాశాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం తనవంతు రూ.50 లక్షలు ప్రకటించిన ఈనాడు విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందిస్తూ, వారే దానిని నిర్వహించేలా చూడాలని కోరారు.
విద్యావ్యవస్థలో సంస్కరణలు అవసరమని చెబుతూ, అవి ఉపాధి అవకాశాలను పెంపొందించే విధంగా నైపుణ్యాభివృద్ధితో కూడిన మార్పులు ఉండాలని ఆకాంక్షించారు. యువత చదువుతోపాటు సంస్కారాన్ని పెంపొందించుకోవాలని, పదిమందికి ఉపయోగపడే విధంగా ఆదర్శవంతమైన జీవితం జీవించాలన్నారు. కుటుంబ వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రులను విడనాడకుండా కడవరకు వారి బాగోగులను చూడాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు లోను కాకుండా వాటికి దూరంగా ఉండాలన్నారు. అవసరం మేరకు సాంకేతికతను ఉపయోగిస్తూ దుర్వినియోగాన్ని నిరోధించాలని, ఎక్కువ సమయం సోషల్ మీడియాలో గడుపుతూ సమయాన్ని వృధా చేసుకోవద్దని, బదులుగా సబ్జెక్టు, జ్ఞానాన్ని సంపాదించుకోవడంలో దృష్టి పెట్టాలని విద్యార్థులకు ఉద్బోధించారు.ప్రపంచ దేశాలలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతూ ముందుకు దూసుకెళుతోందని, రాబోయే కాలంలో అత్యంత శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందన్నారు. సమాజంలో, కళాశాలలో, కుటుంబంలో అందరూ ఐక్యమత్యంగా ఉండాలని తద్వారా దేశ అభివృద్ధి వేగంగా ముందుకు సాగేందుకు తోడ్పాటునందించాలని మాజీ ఉపరాష్ట్రపతి కోరారు.
కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల శాసనసభ్యులు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కూన రాంజీ, కేంద్ర విజిలెన్స్ మాజీ కమిషనర్ కేవీ చౌదరి, వజ్రోత్సవ కమిటీ చైర్మన్ కే శ్రీనివాసరావు, అక్కినేని కుటుంబ సభ్యులు అక్కినేని వెంకట్, జ్యోత్స్న, కళాశాల ప్రిన్సిపల్ పి జే ఎస్ కుమార్, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాలు కాదు.. ఓటి సంతకాలు: ప్రత్తిపాటి

**-కోటి సంతకాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పెట్టినవెన్నో.. వైసీపీనేతలు సృష్టించినవెన్నో త్వరలోనే బయటపడుతుంది : ప్రత్తిపాటి.**

**-తన హాయాంలో మొక్కుబడిగా చేపట్టిన ప్రాజెక్టుల్లో ప్రైవేట్ సంస్థలు, వ్యక్తుల భాగస్వామ్యం లేదని జగన్ చెప్పగలడా? : ప్రత్తిపాటి**

**-జగన్ ఒంటెత్తు పోకడలపై సొంతపార్టీ నేతలే తలలు బాదుకుంటున్నారు : ప్రత్తిపాటి**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 18:
చిలకలూరిపేట: రాజకీయ ఉనికి కోసం వైసీపీ కోటిసంతకాల సేకరణ పేరుతో డ్రామాలు ఆడుతోంది. జగన్. వైసీపీనేతలు గొప్పగా చెప్పుకుంటున్న కోటి సంతకాలు ముమ్మాటికీ ఓటి సంతకాలే. వాటిలో ప్రజలు స్వచ్ఛందంగా పెట్టినవి ఎన్నో.. వైసీపీ శ్రేణులు సృష్టించినవి ఎన్నో త్వరలోనే బయటపడుతుంది. సంతకాల ప్రతులు ఎప్పుడు తమకు చేరుతాయా అని వీధివ్యాపారులు ఇప్పటికే ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.
ప్రపంచం మెచ్చిన డెవలప్ మెంట్ మోడల్ 'పీపీపీ' గురించి సామాన్యులకు అర్థమైనా.. జగన్ కు, వైసీపీనేతలకు దాని విశిష్టత, విస్తృత ప్రయోజనాలు తెలియకపోవడం నిజంగా సిగ్గుచేటు. మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానాన్ని తప్పుపట్టడం తమ అజ్ఞానమో, అవకాశవాద రాజకీయమో వైసీపీనేతలే చెప్పాలి., పీపీపీవిధానాన్ని గుడ్డిగా తప్పుపడుతున్న జగన్.. వైసీపీనేతలు తమ హాయాంలో చేపట్టిన మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో ప్రైవేట్ భాగస్వామ్యం, ప్రభుత్వేతర వ్యక్తుల ప్రమేయం లేదని చెప్పగలరా? పీపీపీని సమర్థిస్తూ, పార్లమెంట్ స్థాయీ సంఘం చేసిన సిఫార్సులపై సొంతపార్టీ ఎంపీలతో నిరసన చేయించే ధైర్యం జగన్ కు ఉందా?
పార్లమెంటరీ కమిటీ సభ్యుడిగా, తన అభిప్రాయానికి విరుద్ధంగా, పీపీపీ సిఫార్సులకు ఆమోదం తెలిపిన తన పార్టీ ఎంపీ గురుమూర్తిపై జగన్ చర్యలు తీసుకోగలడా?
గతంలో పరకామణి చోరీ అసలు చోరీయే కాదని, చాలా స్వల్పం..అల్పమన్న జగన్ కు అదే అంశం యొక్క తీవ్రతపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు కుక్కకాటుకు చెప్పుదెబ్బలా తగిలాయనే చెప్పాలి.

**జగన్ ఒంటెత్తు పోకడ నిర్ణయాలపై సొంతపార్టీ నేతలే తలలు పట్టుకుంటున్నారు**

పేద, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువఖర్చులో నాణ్యమైన వైద్యవిద్య అందించాలన్న చంద్రబాబు నిర్ణయం జగన్ కు మింగుడు పడటం లేదు. గతంలో ఐటీ పరిజ్ఞానం, ఇంజనీరింగ్ విద్యను చంద్రబాబు పేదలు, సామాన్యులకు చేరువచేసి, ప్రతి ఇంటి నుంచి ఒక సాఫ్ట్ వేర్ ఇంజనీర్ బయటకువచ్చేలా చేశారు. అదే



విధంగా భవిష్యత్ లో మెడికల్ విద్యను సామాన్యులకు చేరువచేస్తాడన్న అక్కసుతోనే జగన్ పీపీపీ విధానాన్ని పనిగట్టుకొని మరీ వ్యతిరేకిస్తున్నాడని ప్రజలకు అర్థమైంది. అధికారంలో ఉన్నప్పటి నియంతృత్వ పోకడలు జగన్ ను ఇంకా వీడలేదు. ప్రజల ఆలోచనలు. నిర్ణయాలు మారుతున్నాయనే స్పృహ లేకుండా జగన్ తీసుకుంటున్న ఒంటెత్తు పోకడ నిర్ణయాలపై సొంతపార్టీనేతలే తలలు బాదుకుంటున్నారు" అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# చిలకలూరిపేటలో జాతీయ స్థాయి కుంగ్ఫు కరాటే టోర్నమెంట్ ఘన విజయం

**-నాలుగు రాష్ట్రాల నుంచి1200 మంది పైగా వచ్చిన కుంగ్ ఫు, కరాటే విద్యార్థులు**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 18:
చిలకలూరిపేట: స్థానిక సింగ్ ఫంక్షన్ హాల్లో న్యూ షావులెన్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని నిర్వహించిన 8వ జాతీయ స్థాయి కుంగ్ ఫు %డ% కరాటే టోర్నమెంట్ ఘన విజయం సాధించింది. ఈ నెల 14వ తేదీన నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు నాలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన కుంగ్ ఫు, కరాటే మాస్టర్ల సారథ్యంలో 1200 మందికి పైగా విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.టోర్నమెంట్‌ను అకాడమీ నిర్వాహకులు బత్తుల విక్రమ్, ఎడ్ల సురేష్ నాయకత్వంలో అత్యంత క్రమబద్ధంగా నిర్వహించారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అకాడమీ అధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్య, కోటా పూర్ణచంద్రరావు, గట్టినేని సాయి, స్వాతి గ్రానైట్స్ అధినేత తుమ్మల బెనర్జీ, కాళిదాసు, ప్రముఖ న్యాయవాది దాసరి చిట్టిబాబు, అకాడమీ లీగల్ అడ్వైజర్ నల్లపు కోటేశ్వరరావు, ఉష స్టేట్ సెక్రటరీ బండి నరసింహారావు, కొమ్మినేని శ్యాంబాబు తదితరులు హాజరయ్యారు.
ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మద్దుల వెంకట కోటయ్య మాట్లాడుతూ, "ఈ అకాడమీకి అధ్యక్షుడిగా ఉండటం నాకు గర్వకారణం. గత ఎనిమిది సంవత్సరాలుగా బాబాసాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ పేరిట జాతీయ స్థాయి టోర్నమెంట్లు నిర్వహిస్తూ చిలకలూరిపేటకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకువస్తున్న అకాడమీ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.
విశిష్ట అతిథి కోటా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, చిన్నారుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. తుమ్మల బెనర్జీ మాట్లాడుతూ, మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న మాస్టర్లకు, అలాగే పిల్లలను ఈ రంగంలో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.
టోర్నమెంట్ పర్యవేక్షణ బాధ్యతలను బోడ వెంకట్ నిర్వహించగా, ఎం.ఎం.టి మాస్టర్లు, కరాటే మాస్టర్లు రెఫరీలుగా వ్యవహరించి ఎలాంటి అవాంతరాలు లేకుండా పోటీలను విజయవంతంగా పూర్తిచేశారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌ను జాతీయ స్థాయిలో విజయవంతం చేసిన ప్రతి మాస్టర్‌కు అకాడమీ నిర్వాహకులు బత్తుల విక్రమ్ కృతజ్ఞతలు తెలిపారు.
టోర్నమెంట్ అనంతరం స్థానిక సి.ఆర్ క్లబ్‌లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో న్యూ షావులెన్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు కటా విభాగంలో సబ్ జూనియర్, జూనియర్ కేటగిరీల్లో బంగారు పతకాలు సాధించి అందరి మన్ననలు పొందారు. విజయం సాధించిన విద్యార్థులను క్లబ్ పెద్దలు, అకాడమీ మాస్టర్లు మెడల్స్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాళిదాసు విద్యార్థులకు పతకాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అకాడమీ మాస్టర్ బత్తుల విక్రమ్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా సి.ఆర్ క్లబ్ సెక్రటరీ పావులూరి శ్రీనివాసరావు సహకారంతో ప్రతి రోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు ఉచితంగా మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా బాలికలకు ఆత్మరక్షణ, మానసిక దృఢత్వం, శారీరక ఫిట్‌నెస్ కోసం ప్రత్యేక శిక్షణను సీనియర్ మాస్టర్, అకాడమీ చీఫ్ దర్యావలి అందిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ యడ్ల సురేష్, మాస్టర్ పాలపాటి నాగరాజు, అకాడమీ ఆర్గనైజర్ కురిచేటి బ్రహ్మయ్య, ఇన్‌స్ట్రక్టర్ షేక్ రబ్బానీ, సీనియర్ విద్యార్థులు పి. సాకేత్, షేక్ కమురుద్దీన్, ఎం. సుధీర్, అకాడమీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# విస్తృతంగా నాటుతున్న మొక్కలను పరిరక్షించడంలో పార్క్ సిబ్బంది, కార్మికులు బాధ్యతగా ఉండాలి.. కమిషనర్ పులి శ్రీనివాసులు..

పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 18.
గుంటూరు నగరంలో విస్తృతంగా నాటుతున్న మొక్కలను పరిరక్షించడంలో పార్క్ సిబ్బంది, కార్మికులు బాధ్యతగా ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం పట్టాభిపురం, బ్రాడీపేట, నెహ్రూ నగర్, కొత్తపేట తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మిషన్ గ్రీన్ గుంటూరులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుకై వార్డ్ ల వారీగా డివైడర్లు, రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలను నాటడం జరుగుతుందన్నారు. నూతనంగా నిర్మాణం చేసే రోడ్ల పక్కన మొక్కలు నాటెందుకు వీలుగా రింగ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నాని పేర్కొన్నారు. మొక్కలకు ప్రతి రోజు నీరు పోయడం, డివైడర్లోలోని పిచ్చి మొక్కలను శుభ్రం చేస్తూ పచ్చదనంను పెంచడానికి పార్క్ కార్మికులు, సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. పట్టాభిపురం రోడ్ ఆక్రమణలను గమనించి, వాటి పట్ల ఉదాశీనత పనికిరాదని, తక్షణం తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శంకర్ విలాస్ వంతెన పనుల వలన పెరుగుతున్నట్రాఫిక్ సమస్య ఆక్రమణల వలన మరింత జటిలంగా మారుతుందన్నారు. ప్రజారోగ్య కార్మికులు విధులు నిర్వహించే సమయంలో కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో ఉండడం లేదని గమనిస్తున్నామని, శుక్రవారం నుండి అలా గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. లాడ్జి సెంటర్ నుండి ఎల్ఈఎం స్కూల్ కి వెళ్లేదారిలో చేపట్టిన ఫ్లేవర్డ్ బ్లాక్స్ ఏర్పాటు పనులు మందకొండిగా సాగడం, క్యూరింగ్ చేయకపోవడంపై ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి, 2 రోజుల్లో పనులు పూర్తి కావాలని ఆదేశించారు. నెహ్రూ నగర్ రిజర్వాయర్ త్రాగునీటిలో క్లోరిన్ తనిఖీ చేసి, రిజర్వాయర్లను నిర్దేశిత గడువు మేరకు శుభ్రం చేయాలని, చేసిన, తదుపరి చేయాల్సిన తేదీలతో బోర్డ్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నాజ్ సెంటర్ లోని పబ్లిక్ టాయ్ లెట్స్ ని తనిఖీ చేసి, పరిశుభ్రంగా నిర్వహించాలని, ఫిర్యాదుల పుస్తకం పెట్టాలన్నారు. పర్యటనలో ఈఈ వేణుగోపాల్, డిఈఈలు కళ్యాణరావు, హనీఫ్, ఎస్ఎస్ లు ప్రసాద్, సాంబయ్య,ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పోలియో కార్యక్రమంపై సమన్వయ సమావేశం..

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 18:
నాదెండ్ల: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వచ్చే ఆదివారం (డిసెంబర్ 21, 2025) నాడు మండలంలో జరగనున్న పోలియో ఆదివారం కార్యక్రమం విజయవంతం కావడానికి పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు కార్యక్రమ ప్రచారం, పోలియో చుక్కల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లు, పిల్లలందరికీ చుక్కలు వేయించేందుకు తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయం అవసరమని వారు పేర్కొన్నారు.సమావేశం అనంతరం పోలియోపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వై.వి.బి. కుటుంబరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, నాదెండ్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి జ్ఞానేశ్వరి,అంగన్వాడీ పర్యవేక్షకురాలు నిర్మల కృష్ణ మాల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



